# నామినేషన్ కార్యక్రమానికి భారీగా తరలిరండి

◆ **ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య**



ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

కల్లూరు, నవంబర్ 2 : కల్లూరులో బుధవారం జరిగిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజాఆశీర్వాద బహిరంగ సభను విజయవంతం చేసిన ముఖ్యకార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, మహిళలకు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కల్లూరులో బీఆర్ఎస్ నాయకుడు బొప్పన రామారావు నివాసంలో గురువారం నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొన్ని రోజులుగా సీఎం సభ జయప్రదం చేసేందుకు అన్నివిధాలుగా శ్రమించిన కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. సీఎం సభకు అనుకున్న దానికంటే ఎక్కువ సంఖ్యలో ప్రజలు హాజరయ్యారని సీఎం సభను సక్సెస్ చేసేందుకు కృషిచేసిన నాయకులను అభినందించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలందరూ బహిరంగ సభ నుంచి ఇంటికి క్షేమంగా చేరేంతవరకు వారి వెంట ఉన్న నాయకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అదేవిధంగా ఈ నెల 9వ తేదీ శుక్రవారం తాను వేస్తున్నానని, ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి పెద్దసంఖ్యలో కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, ప్రజాప్రతినిధులు తరలిరావాలని కోరారు. గ్రామాల్లో ఎన్నికల కోడ్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రతి నాయకుడు, కార్యకర్తలు ప్రచారంలో సైనికుల్లా పని చేయాలన్నారు. సమావేశంలో కల్లూరు, పెనుబల్లి ఎంపీపీలు బీరవల్లి రఘు, లక్కినేని అలేఖ్య, కల్లూరు, పెనుబల్లి జడ్పీటీసీలు కట్టా అజయ్‌బాబు, చెక్కిలాల మోహనరావు, బీఆర్ఎస్ మండలాల అధ్యక్షులు పాలెపు రామారావు, కనగాల వెంకట్రావు, రైతుబంధు సమితి సభ్యుడు లక్కినేని రఘు, నాయకులు బోబోలు లక్ష్మణరావు, పెడకంటి రామకృష్ణ, కాటంనేని వెంకటేశ్వరరావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముమ్మరంగా ఇంటింటి ప్రచారం





తల్లాడ : ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వేంసూరు : లింగపాలెంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

పెనుబల్లి, నవంబర్ 2: సత్తుపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య గెలుపు కోరుతూ గురువారం బీఆర్ఎస్ నాయకులు ఎల్.ఎస్.బంజరలో సర్పంచ్ గోదా చెన్నారావు ఆధ్వర్యంలో గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేసి సండ్ర వెంకటవీరయ్యను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

తల్లాడ, నవంబర్ 2: బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే సండ్ర వెంటకవీరయ్య గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ నాయకులు తల్లాడలో ఏఎంసీ వైస్‌చైర్మన్ దూపాటి భద్రరాజు, బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. అభివృద్ధికి చిరునామా ఎమ్మెల్యే సండ్ర గెలిస్తే సత్తుపల్లి మరింత అభివృద్ధి జరుగుతుందని, కారు గుర్తుపై ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జీ.వీ.ఆర్, గుండ్ల వెంకటి, దూపాటి నరేశ్‌రాజు, తేళ్లూరి రఘు తదితరులు పాల్గొన్నారు.



పెనుబల్లి : ఎల్.ఎస్.బంజరలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

వేంసూరు, నవంబర్2: నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య గెలుపు కోరుతూ బీఆర్ఎస్ నాయకులు మండలంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుపై ఓటు వేసి సండ్రను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. లింగపాలెంలో ఉపసర్పంచ్ యర్రా రమేశ్ ఎంపీటీసీ నున్నా రాంబాబు, సింగపోగు ప్రసాద్, మోరంపూడి ప్రసాద్, శ్రీనివాసరావు, ఉడతనేని వెంకటేశ్వరరావు, నరుకుళ్ల కృష్ణయ్య, ఆంజోజు నరసింహారావు, సింగపోగు నాగేశ్వరరావు, రాయల నరేంద్ర, బొట్టు రత్నాకర్, ఉడతనేని కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

సత్తుపల్లి, నవంబర్ 2 : సత్తుపల్లి సెక్షన్ పరిధి గౌరిగూడెం 33/11కేవీ ఫీడర్ మరమ్మతులు, ట్రీ క్లియరెన్స్ నిమిత్తం శుక్రవారం ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఏఈ శరత్ గురువారం తెలిపారు. గౌరిగూడెం సబ్‌స్టేషన్ పరిధిరాజీవ్‌నగర్, గౌరిగూడెం, రేజర్ల ఫీడర్లు, సదాశివునిపాలెం సబ్‌స్టేషన్ పరిధిలో తుంబూరు, నారాయణపురం, ఎస్ఎస్ పాలెం ఫీడర్లలో అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలు అధిరోహించాలి

**సీనియర్ సివిల్ జడ్జి అరుణకుమారి**



క్రీడాపోటీలు ప్రారంభిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి

సత్తుపల్లి రూరల్, నవంబర్ 2 : విద్యార్థులు మంచిగా చదువుకుని ఉన్నత స్థానాలు అధిరోహిస్తేనే దేశం పురోగతి సాధిస్తుందని సీనియర్ సివిల్ జడ్జి అరుణకుమారి అన్నారు. బాలల దినోత్సవం పురస్కరించుకుని మండలంలోని జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆటల పోటీలను శుక్రవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు మంచి లక్ష్యంతో ఉండాలని, ప్రతి క్రీడాకారుని వెనుక చదువు ఖచ్చితంగా ఉంటుందని, క్రీడలతో పాటు మంచిగా చదవడం వల్ల భవిష్యత్‌లో ఆర్థికంగా అభివృద్ధి చెందుతారన్నారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ, పురుషోత్తం, తడికమళ్ల ప్రకాశ్ రావు, న్యాయవాదులు వెంకటేశ్వరరావు, విజయ్‌కుమార్, కోర్టు సిబ్బంది, ఆయా కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

## బాబా ఆలయంలో అన్నదానం

పెనుబల్లి, నవంబర్ 2: వీ.ఎం.బంజరలో వేంచేసి ఉన్న శ్రీరాజసాయిమందిరంలో గురువారం దాతల వితరణతో అన్నదానం నిర్వహించారు. తొలుత సాయిబాబాకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రజల మనస్సులు గెలవాలి

తల్లాడ, నవంబర్ 2: రాష్ట్రం అంచలంచెలుగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ పుష్కలమైన నీటి వనరులు, పచ్చని పొలాలతో, పారిశ్రామిక, సాంకేతిక, సంక్షేమ రంగాల్లో ముందుకు పోతుంటే ఓర్వలేని కాంగ్రెస్ వారు హత్యా రాజకీయాలకు పాల్పడుతున్నారని ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజాక్షేత్రంలో ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల మనస్సును గెలవాలే కానీ దొడ్డిదారిలో హత్యలు చేసి ప్రజాక్షేత్రంలో నిలవలేరని హితవు పలికారు. నేడు రాష్ట్రంలో పల్లెలను ప్రగతిలో పట్టుగొమ్మలను చేసి, పట్టణాలను సుందరీకరణ చేసి రాష్ట్రం నేడు కొత్తవెలుగులతో నిండిపోతుంటే ప్రజా ఆమోదంతో పల్లెలు, పట్టణాలు అభివృద్ధిలో పరుగులు పెడుతున్నాయనడంలో అతిశయోక్తి లేదన్నారు. అభివృద్ధిని అడ్డుకునే కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్‌లో ప్రజలే గుణపాఠం చెబుతారన్నారు. ప్రజలకు ప్రయోజనం చేకూరే పనులు చేసి అభివృద్ధిలో పోటీ పడాలని, బీఆర్ఎస్‌పై కక్ష సాధింపు మానుకోవాలని అన్నారు.

## అభ్యర్థులు నిబంధనలు పాటించాలి

◆ **ఎన్నికల రిటర్నింగ్ అధికారి అశోకచక్రవర్తి**

సత్తుపల్లి, నవంబర్ 2 : అభ్యర్థులు ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని, ఎన్నికల సంఘం నియమావళి ప్రకారం శుక్రవారం నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి అశోక చక్రవర్తి అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 11 నుంచి సాయంత్రం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తామన్నారు. నామినేషన్ సమయంలో అభ్యర్థితో పాటు మరో నలుగురిని మాత్రమే కార్యాలయంలోకి అనుమతి ఉందని, అభ్యర్థిని బలపరిచే వ్యక్తి అదే నియోజకవర్గానికి చెందిన వారై ఉండాలని తెలిపారు. గుర్తింపు పొందిన పార్టీ అభ్యర్థికి ఒకరు, గుర్తింపు లేని, స్వతంత్ర అభ్యర్థులకు పదిమంది బలపర్చాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ యోగేశ్వరరావు, కమిషనర్ సుజాత, అఖిలపక్ష నాయకులు కూసంపూడి మహేశ్, మోరంపూడి పాండు, సాల్మన్‌రాజు, శ్రీను, వెంకటేశ్వరరావు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.




అఖిలపక్ష సమావేశంలో మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి

# విధుల్లో రక్షణ చర్యలు పాటించాలి

సత్తుపల్లి టౌన్, నవంబర్ 2 : కిష్టారం ఓసీలో 54వ వార్షిక రక్షణ పక్షోత్సవాల కార్యక్రమం పీవో నర్సింహారావు, ఎస్‌వోటు జీఎం కోటిరెడ్డిల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత తనిఖీ బృందం కన్వీనర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధుల విషయంలో రక్షణ చర్యలు పాటిస్తే ఆనందంగా కుటుంబంతో జీవించవచ్చన్నారు. ఇంటి నుంచి విధులకు బయలుదేరే దగ్గరి నుంచి తిరిగి ఇంటికి చేరుకునే వరకు రక్షణ పద్ధతులు పాటించాలన్నారు. ఓసీలో పనిచేసే ఉద్యోగులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తీసుకుంటున్న రక్షణ చర్యలపట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. వృత్తి పరీక్షలో నైపుణ్యం కనబర్చిన ఉద్యోగులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సింగరేణి అధికారులు డి.రమేశ్, రామ్మోహన్, చంద్రశేఖర్, భాస్కర్‌రావు, రాజ్‌కుమార్, బొడ్డుల రవీందర్, కొమరయ్య, రమణరావు, బీఎస్ శర్మ, రామకృష్ణ, విక్రమ్‌బాబు, విజయ్ సందీప్, రక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బృందం కన్వీనర్ వెంకటేశ్వరరావు